



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 5 పేజీలు


# నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

## - ఫలితాలు వచ్చేవరకు అభ్యర్థులకు దడదడ



సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుంది. తమ గెలుపును రెబెల్స్ అభ్యర్థులు అడ్డుకుంటారేమోనన బెంగ ప్రధాన పార్టీల అభ్యర్థులకు పట్టు కుంది. కొన్నిచోట్ల ప్రధాన పార్టీలు బీఫామ్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా రంగంలోకి దిగిన వారు ప్రధాన పార్టీ అభ్యర్థుల కొంప ముంచనున్నారు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు హైరానా పడుతున్నారు. ఎన్ని బుజ్జగింపులు చేసిన పలువురు అభ్యర్థులు ఇండిపెండెంట్గా రంగంలో నిలిచారు. ప్రచారం చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ గెలుపు ఖాయం కాకున్నా తమ బీఫామును దక్కించుకున్న వ్యక్తి ఓటమిపాలు కావాల్సిందే అంటూ కొందరు స్వతంత్ర అభ్యర్థులు ప్రచారాన్ని నిర్వహించారు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఓట్లు చీలిక రెబెల్స్ అభ్యర్థులు రంగంలో ఉండి ప్రచారం చేయడంతో తమ గెలుపు కు ఓట్ల గండి కొట్టారని కొందరు ప్రధాన పార్టీల అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. తన గెలుపు సునాయాసం అవుతుందని భావించిన రెబెల్ అభ్యర్థులు రంగంలో ఉండడం వల్ల తమకు ఓటమి తప్పదని కొందరు ప్రధాన పార్టీల అభ్యర్థులు భావిస్తుండగా మరికొందరు ఓటింగ్ పూర్తి అయితేనే తమ అదృష్టం బయటపడుతుందని పలువురు అభ్యర్థులు భావిస్తున్నారు. 2లో

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు భారీ పోలీస్ బందోబస్తు

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కౌంటింగ్ నిర్వహించు కేంద్రం వద్ద ట్రాఫిక్ మళ్లింపులు. జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పురస్కరించుకుని, పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయ గోడౌన్ యందు కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతా కారణ దృష్ట్యా మరియు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈనెల 13వ తేదీన ట్రాఫిక్ డైవర్షన్ విధిస్తున్నట్లు జిల్లా పోలీస్ శాఖ ప్రకటించింది. ట్రాఫిక్ ఆంక్షల వివరాలు సమయం ఉదయం 5:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు. పూర్తిగా నిలిపివేయబడే మార్గాలు కలెక్టర్ ఆఫీస్ మలుపు ఫ్రోబెల్స్ స్కూల్ నుంచి వడ్లూరు వెళ్లే



మార్గంలో కలెక్టర్ ఆఫీస్ మూల మలుపు నుండి వాహనాల కలెక్టర్ ఆఫీస్ వచ్చే వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిపివేయబడతాయి. రామారెడ్డి రోడ్‌లోని గుమస్తా కాలనీ మూల మలుపు నుంచి కలెక్టర్ ఆఫీస్ మరియు ఎస్పీ కార్యాలయాల ముందున్న (మిగతా 2లో)

## కౌంటింగ్‌కి ఏర్పాట్లు పూర్తి...

సూర్య,భీమ్‌గల్

మున్సిపల్ రెండో సాధారణ ఎన్నికల్లో భాగంగా కౌంటింగ్ కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి గోపు గంగాధర్ పేర్కొన్నారు. నేడు ఉదయం ఏడు గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం అవుతుంద న్నారు. ఓట్ల లెక్కింపు కొరకు మూడు కౌంటింగ్ హాల్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఒక్కక్క కౌంటింగ్ హాల్లో నాలుగు వార్డులు చొప్పున , వార్డుల వారిగా టేబుల్లు ఏర్పాటు చేసినట్లు,కౌంటింగ్ కొరకు 150 మంది సిబ్బందిని కేటాయించడం జరిగిందని అందులో కౌంటింగ్ సూపర్వైజర్ మరియు కౌంటింగ్ అసిస్టెంట్లు ఉంటారన్నారు.




## ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి
### - కౌంటింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల సందర్శన
### - కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో రిటర్నింగ్ అధికారులకు, కౌంటింగ్ సూపర్వై జర్లు, సహాయ సూపర్వైజర్లకు శుక్రవారం ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను కలెక్టర్ సందర్శించి, ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహి ంచాల్సిన విధానం గురించి కీలక సూచనలు చేశారు. అదేవిధంగా బోధన్ లోని విజయ మేరీ హైస్కూల్ లో (మిగతా 2లో)



# నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి

**- ఫలితాలు వచ్చే వరకు తప్పని బెంగ**

మున్సిపల్ ఎన్నికలలో ప్రధాన పార్టీల నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసిన అభ్యర్థులు తమ గెలుపు పై బెంగ పెట్టుకున్నారు. ఫలితాలు ప్రకటించే వరకు తమ గెలుపు ఖాయం కాదని అంటున్నారు. గెలుపు ఓటములు రెబెల్ అభ్యర్థుల ఓట్ల చీలిక బట్టే తమ భవిష్యత్తు ఉంటుందని మరికొందరు అభ్యర్థులు అంటున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల తరపున పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థులు గెలుపు పై బెంగ పెట్టుకున్నారు. అనుచరులు ఎన్ని ఎత్తిన పోటీ చేసిన అభ్యర్థులు మాత్రం గెలుపు పై ఎటు తేల్చుకోలేకపోతున్నారు. ఓట్ల కౌంటింగ్ పూర్తి అయితేనే తమ గెలుపు ఖరారు అయ్యేవరకు తమకు బెంగ తప్పదని మరికొందరు అభ్యర్థులు అంటున్నారు.

**- లక్షలు పోసి గెలుపు పై భారం**

కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన అభ్యర్థులు కొందరు గెలుపు కోసం లక్షల రూపాయలు ఓటర్లకు పంచిపెట్టారు. కానీ గెలుపు మాత్రం గ్యారెంటీ అనేది లేక ఆందోళన చెందుతున్నారు. తాము ఖర్చు పెడితే ఇతర పార్టీల వారు తమకు పోటీగా నిలిచిన అభ్యర్థులు కూడా ఓటర్లకు డబ్బులు, మద్యము పంపిణీ చేశారని అందుకే గెలుపు పై డౌట్ ఉందని కొంతమంది అభ్యర్థులు సూర్య ప్రతినిధితో తెలిపారు. ఓట్ల కోసం లక్షలు పోసి ఖర్చు చేసిన గెలుపు పై ధీమా లేదని అంటున్నారు. అసలే ప్రచారానికి తక్కువ టైమ్ ఉండడంతో పాటు బీఫామ్ దక్కేందుకు తం టాలు పడ్డ తమకు టికెట్టు దక్కించుకున్న సంతోషమే తప్ప గెలుపు పై మాత్రం ధీమా లేకుండా పోయిందని అంటున్నారు. రెబెల్స్ అభ్యర్థులు బరిలో ఉండడంతో తమ గెలుపోవటంల పై ప్రభావం ఉంటుందని పలువురు పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థులు వాపోతున్నారు. పార్టీ పెద్దలు బీఫామ్ రాని అభ్యర్థులకు నచ్చచెప్పి విత్ డ్రా చేయిస్తే ఇంత భయా పడాల్సిన అవసరం ఉండేవి కాదని అంటున్నారు.

**- 20 గంటలలో తేలనున్న భవితవ్యం**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థుల భవితవ్యం మరో 20 గంటలలో తేలనుంది. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను అధికారులు ప్రారంభించనున్నారు. బాక్స్ లలోని ఓటర్ స్లిప్పులను తీసి అభ్యర్థుల వారీగా టేబుల్ లలో పెట్టిన అనంతరం ఓట్ల లెక్కింపు జరుగుతుందని అధికారులు తెలిపారు. పార్టీ అభ్యర్థుల తరపున కౌంటింగ్ ఏజెంట్లను అన్ని పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థు సైతం తమ ఏజెంట్లను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ అధికారులు కౌంటింగ్ ఏజెంట్ల ముందు ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. ఫలితాలు ప్రకటించే వరకు పోటీచేసిన అభ్యర్థులకు ఆందోళన తప్పదని అంటున్నారు.

# ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి

*(మొదటి పేజీ తరువాయి)*



కౌంటింగ్ కోసం చేసిన ఏర్పా ట్లను, కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను సైతం కలెక్టర్ సందర్శించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ భావోద్వేగాలతో ముడిపడి ఉన్నందున ఎంతో జాగ్రత్తతో బాధ్యతాయుతంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలని కలెక్టర్ హితవు పలి కారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరపాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, సొంత నిర్ణయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయకూడదని అన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాల వెల్లడిలో గందరగోళానికి గురి కాకూడదని, ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించుకుని వెల్లడించాలని సూచించారు. కౌంటింగ్ హాలు లోనికి ఆర్.ఓ మినహా ఇతరులు ఎవరికీ సెల్ ఫోన్లు తీసుకెళ్లేం దుకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సమయ పాలన పాటిస్తూ కౌంటింగ్ విధులకు సకాలంలో చేరుకోవాలని ఆదేశించారు. కాగా, నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా లలో, బోధన్ మున్సిపాలిటీ ఓట్లను బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో, ఆర్మూర్ మున్సిపల్ ఓట్లను ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ ను భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్ట్రాంగ్ రూమ్ ల నుంచి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు చేరుస్తూ, 8.00 గంటల నుండి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని వెల్లడించారు. నిర్ణీత సమయానికి కౌంటింగ్ ప్రారంభించేందుకు వీలుగా సిబ్బందిని అన్నివిధాలుగా సన్నద్ధం చేశామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఇప్పటికే పలు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించి పూర్తి అవగాహన కల్పించామని అన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద డివిజన్/వార్డు వివరాలను తెలిపేలా ఫ్లెక్సీల ను ఏర్పాటు చేశామని, ఎలాంటి పొరపాట్లు, గందరగోళానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు.అత్యధికంగా 60 డివిజన్లు కలిగిన నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ఓట్ల లెక్కింపు కోసం పాలి టెక్నిక్ కళాశాలలో నాలుగు కౌంటింగ్ హాల్ లను ఏర్పాటు చేశామని వివరించారు. ముందు గా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేపడతారని కలెక్టర్ తెలిపారు. ఒక్కో డివిజన్ కు ఒకటి చొప్పున 60 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేశా మని, ఏకకాలంలో అన్ని డివిజన్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు. బ్యాలె ట్ బాక్సులను తెరిచి, పోలైన ఓట్లను 25చొప్పున బండిల్స్ గా విభజిస్తూ, ఒక్కో రౌండ్ లో వెయ్యి చొప్పున ఓట్లను లెక్కించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలలో కూడా ఇదే తరహాలో ఒక్కో వార్డుకు ఒకటి చొప్పున కౌంటింగ్ టేబుల్ లు ఉంటాయని అన్నారు.ఓట్ల లెక్కింపు కోసం ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లతో పాటు సపోర్టింగ్ స్టాఫ్ ను నియమి ంచామని అన్నారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో పోల్ అయిన ఓట్లను రౌండ్ల వారీగా లెక్కించేందుకు వీలుగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం అదనపు సిబ్బందిని సైతం రిజర్వ్ లో ఉంచామని అన్నారు. కాగా, అభ్యర్థు లు, వారి తరపున ఏజెంట్లు వారికి సూచించ బడిన సమయం ఉదయం 7.00 గంటల లోపు కౌంటింగ్ సెంటర్ల వద్దకు రావాలని కలెక్టర్ సూచించారు. తాము జారీ చేసిన ఎంట్రీ పాసులతో పాటు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పాసు కలిగి ఉన్న వారినే కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా తుది ఏర్పాట్లను పూర్తి చేశామని, సిబ్బందికి అల్పాహారం, భోజనాలను కూడా ఓట్ల లెక్కింపు కేంద్రంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధ నలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధత తో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ కౌంటింగ్ సిబ్బందికి హితవు పలికారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలకు తావు లేకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఉంటుందని అన్నారు అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామా బాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బోధన్ మున్సి పల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు భారీ పోలీస్ బందోబస్తు

*(మొదటి పేజీ తరువాయి)*

100 ఫీట్ల రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిపివేయబడతాయి. యథావిధిగా కొనసాగే మార్గాలు కామారెడ్డి పాత బస్టాండ్ నుంచి వడ్లూరు--పోసానిపేట వెళ్లే రోడ్డులో రాకపోకలు యథావిధిగా కొనసాగుతాయి. కామారెడ్డి నుంచి గార్గుల్--రామారెడ్డి వెళ్లే రోడ్డు కూడా రాకపోకలు యథావిధిగా కొనసాగుతాయి. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, వాహనదారులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరుతున్నాము. పైన పేర్కొన్న సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని కోరారు.

## జిల్లా స్థాయి ఎన్.పి.ఎల్ క్రికెట్ లీగ్ లో తోర్తి తొలి విజయం

సూర్య వేల్పూర్



వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామంలో ఓపెన్ నిజామాబాద్ జిల్లా స్థాయి ఎన్. పి.ఎల్. క్రికెట్ టోర్నమెంట్లో స్థానిక జట్టు నడుకుడ పై తోర్తి రైసింగ్ యూత్ 43 పరుగుల ఆదిఖ్యం తో తొలి విజయం సాధించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన తోర్తి టీమ్ నిర్ణీత 10 ఓవర్ లలో 99 పరుగులు చేయగా, తదుపరి బ్యాటింగ్ వచ్చిన నడుకుడా ముదిరాజ్ టీం 56 పరుగులు చేయగా రైసింగ్ టీమ్ తోర్తి విజయ డంకా మోగించారు, నిజామాబాద్ జిల్లా ఓపెన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లో శేఖర్ ఆల్రౌండర్ ప్రతిభతో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించినందుకు మేన్ ఆఫ్ ది మ్యాచ్ మేమెంటో అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన తృప్తి రైజింగ్ టీంకు పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో రైతు కూలీ మృతి

సూర్య- బిక్కనూర్



మండల కేంద్ర శివారులో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్ర శివారులో గాంధారి మండలంలోని జువాడి గ్రామానికి చెందిన భూమయ్య(60) అనే వ్యక్తి గత కొంతకాలంగా వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం ప్రమాదవశాత్తు వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండ యాక్షన్ ప్లాన్

సూర్యలింగంపేట్



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో రానున్న వేసవి కాలానికి త్రాగునీటి సమస్యలు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ తెలిపారు.గురువారం ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ రజినీకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలో గల్లీ గల్లీ తిరుగుతు నీటి సస్యలు ఉన్న ప్రాంతాలని గుర్తించి ఎలాంటి నీటి సమస్యలు రాకుండ చర్యలు చేపట్టడం జరిగిందాన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి అశ్వక్,ఉప సర్పంచ్ లలిత విట్టల్,గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ స్థులు పాల్గొన్నారు.

## బస్తి దవాఖాన భూమి పూజా

సూర్య బీబీపేట్



సూర్య బీబీపేట్ మండలములోని యాడరం గ్రామంలో బస్తీ దవాఖాన ఏర్పాటుకు గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వచించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొబ్బురి సుధారాణి, బాపూరెడ్డి మాట్లాడు తూ గ్రామలలో వైద్య సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వము బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. గ్రామంలో బస్తీ దవాఖాన ఏర్పాటుతో గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ గోపాల రావు, మాజీ సర్పంచ్ మండల వెంకటేశం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ బాల్కొండ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

**సూర్య వేల్పూర్**

వేల్పూరు మండలం మోతే గ్రామంలో బుధవారం సీఎం కప్ బాల్కొండ నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలను సీఎం కప్ బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ వేల్పూర్ మండల విద్యాధికారి టీ. రేణుక ప్రారంభించారు. సీఎం కప్ క్రీడాజ్యోతి ప్రజ్వలన ను సభాధ్యక్షులు సర్పంచ్ గొల్ల రమేష్ రెడ్డి మరియు అతిథులు వేల్పూర్ ఎంపీడీవో బాలకిషన్, బాల్కొండ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి మోతే ఉపసర్పంచ్ సీఎం కప్ మెంబర్ కే. పరంజ్యోతి చేశారు. సీఎం కప్ టోర్నమెంట్ పతాక ఆవిష్కరణను ఎంఈఓ టి. రేణుక అతిథుల క్రీడాకారుల విద్యార్థుల కరతాల ధ్వనుల మధ్య చేశారు. వివిధ మండలాల నుండి విచ్చేసిన క్రీడాకారులు అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. మోతే ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల విద్యార్థినిలు తమ నృత్యంతో అలరించారు. మార్చ్ ఫాస్ట్ విజేతగా ఆతిథ్య జట్టైనా జడ్పీహెచ్






ఎస్ మోతే పాఠశాల నిలిచింది. రన్నర్స్ గా యుపిఎస్ శ్వేతా సన పాఠశాల విద్యార్థులు నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి సభాధ్యక్షులు సర్పంచ్ డోల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు ,ఓటములు సహజం కాబట్టి క్రీడాస్ఫూర్తితో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. కన్వీనర్ టి. రేణుక మాట్లాడుతూ క్రీడాకారులుగా ఎదగడానికి సీఎం కప్ దోహదపడుతుందని అన్నారు. సీనియర్ హాకీ జాతీయ క్రీడాకారుడు, ఉపసర్పంచ్, సీఎం కప్ మెంబర్ పరంజ్యోతి మాట్లాడుతూ మోతే గ్రామము క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందుంటుందని అందుకే ఈ క్రీడల్ని మోతే గ్రామంలో నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమ వ్యాఖ్యాత పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి సి వి నరసింహారావు మాట్లాడుతూ మోతే నేలలోనే పోరాట పటిమ దాగి ఉందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో రాష్ట్ర ప్రజల్ని ఏకం చేయడంలో మోతే మట్టి యొక్క పాత్ర చాలా కీలకమైంది అని, కాబట్టి ఈ నేల పై క్రీడల్ని ఆడుతున్న క్రీడాకారులు కూడా ఉన్నతముగా రాణిస్తారని అందుకు నిదర్శనం మోతే గ్రామంలో చాలామంది రాష్ట్ర ,జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని అన్నారు. సీఎం కప్ నిర్వహణకు ఇతోదికముగా సహాయం అందించిన మోతే గ్రామ అభివృద్ధి కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. తధానంతరం ఎంఈఓ టీ. రేణుకను, ఎంపీడీవోలు బాలకిషన్, విజయభాస్కర్ రెడ్డి లను సర్పంచ్ ,ఉప సర్పంచ్ లు, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ మెంబర్లు ధ్యాగరాజన్న , కల్ల రాజేందర్, మెంబర్లు మనోహర్ రెడ్డి, దమ్మాయి గంగారెడ్డి, రాచర్ల ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్, పిఎస్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర బి.ఎడ్ కాలేజ్ కారస్పాండెంట్ శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్లు మంచిర్యాల సురేష్, రాజేందర్, రాజ్ కుమార్, నాగభూషణం ఉపాధ్యాయులు మంచే గణేష్, మహేందర్, రత్నయ్య, వెంకట నరసయ్య, శ్రావణ శ్రీ, కవిత, నవనీత, మరియు బాల్కొండ నియోజకవర్గం లోని వివిధ పాఠశాలల పీడీలు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐ టి యూ సి ఆధ్వర్యంలో నిరసన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి మున్సిపల్ వాటర్ సెక్షన్ ముందు, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ముందు, అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో సివిల్ సప్లై హమాలీలు గోదాముల ముందు గురువారం రోజున సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కోడ్లను వెంటనే తొలగించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అలాగే సుప్రీం కోర్టు జీవో ప్రకారం అనేసేవేతనం అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కార్మికుల కల్పించాలని అట్లాగే బ్యాంకింగ్ రావణ వైద్యము విద్య ఎల్ఐసి రైల్వే విద్యుత్ వాటిని కేంద్ర ప్రభుత్వము ప్రైవేటు కరణను ఆపాలని వారన్నారు పెరిగిన ధరలు అనుగుణంగా కార్మికులకు పని భద్రత కల్పించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు.ఎల్ దశరథ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.పి. బాలరాజ్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మిక నాయకులు. శ్రీనివాస్ రఫిక్ సునీత పద్మ లావణ్య అనిత మమత ప్రవీణ్ రజిత బాల్రాజ్ సంగమేశ్వర్ లక్ష్మి కామారెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు రాజిరెడ్డి రాజు సత్తయ్య మరియు కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై హమాలీలు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు.

## ఇస్సన్నపల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు

**సూర్య- బిక్కనూరు**



మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు హాజరై, సామూహిక గృహ ప్రవేశాల్లో పాల్గొని లబ్ధిదారులకు అభినం దనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదల సంక్షే మమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మ కంగా చేపట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేరుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మేకల రాములు, ఉప సర్పంచ్ రాజమణి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదగౌడ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద బాబు, నాయకులు గుడిసె నారాయణ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కు సన్మానం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలనికి నూతనంగా వచ్చిన ఎమ్మార్వో అనిరుద్ ను వేల్పూర్ మాల సంఘం నాయకులు పెద్ద మనుషులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగ తహసిల్దార్ కు కు తమ యొక్క పరిచయ కార్యక్రమాన్ని చేసుకున్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. క్రాంతి యూత్ అధ్యక్షులు భీమ దాస్ సౌడ రవికుమార్, భీమ రాజారం, సురేష్, అశోక్, రాజేశ్వర్, రాజు కిరణ్ పాల్గొనడం జరిగింది.

## కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన హనుమాన్ మాలాదారులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన హనుమాన్ మాలాదారులు గురువారం హనుమాన్ మాల దీక్ష విరమణ కోసం పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 రోజు హనుమాన్ దీక్ష పూర్తయిన సందర్భంగా స్థానిక సిద్ధి రామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రగా వెళ్తున్నట్లు చెప్పారు. కొండగట్టు హనుమాన్ ఆలయానికి వెళ్లిన వారిలో గురుస్వామి నాగభూషణం, వార్డు సభ్యుడు గజ్జె వేణు, హనుమాన్ మాలాదారులు గంగారాం, శంకర్ తదితరులు ఉన్నారు

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలకు గోపాల్ పేట్ విద్యార్థుల ఎంపిక

**సూర్య, నాగిరెడ్డిపేట్**



సీఎం కప్ క్రీడల్లో జిల్లా స్థాయి నెట్ బాల్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి మండల కేంద్రంలోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సబాత్ కృష్ణ తెలిపారు. గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బాలికల విభాగంలో నీలిమ, పవిత్ర, బాలుర విభాగంలో మనోహర్, ఆంజనేయులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎన్నికైనట్లు, వీరు ఈనెల 21, 22 తేదీలలో మహబూబ్ నగర్ లో జరిగే నెట్బాల్ క్రీడల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

### - మండల నేత్ర వైద్యుడు

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరు నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మండల నేత్ర వైద్యుడు రవీందర్ పటేల్ చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులు సెల్ ఫోన్ ఉపయోగాన్ని తగ్గించాలని, ఆకుకూరలు, పోషక పదార్థాలు ఉన్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శారద, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## తిప్పపూర్ లో ఇంటి పన్ను చెల్లిస్తే రాయితీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామం లో పెండింగ్ లో ఉన్న ఇంటి పన్నులు, నీటి పన్నుల వసూల్ కోసం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు రాయితీని ప్రకటించారు. గ్రామంలో ఇంటి పన్నులు బకా యిలు ఉన్నాయని, ఈ నెలా ఖరులోపు ఇంటి పన్నులు చెల్లిస్తే 10 శాతం రాయితీ అవకాశాన్ని కల్పిం చినట్లు గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి చెప్పారు. గురువారం గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులు వివరిం చారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గ్రామ స్తులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాల అందజేత

**సూర్య రెంజల్**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న టువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదా రులకు పట్టాలను పంపిణీ చేసినట్లు సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ చేసి, పట్టాలను అందజేశారు. నిరుపేదల సొంతింటి కళా నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుర్మ శీను,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇంద్రారెడ్డి, నాయకులు పోచయ్య, సాయ గౌడ్, సాయిలు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## నేత్రపర్వంగా ఉత్సవమూర్తుల ఊరేగింపు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సిద్ధిరామేశ్వర ఆలయం నుండి గురువారం శివ మాల ధరించిన భక్తులు శివపార్వతుల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించిన ప్రత్యేక వాహనంపై పెట్టి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాల ధరించిన భక్తులు శివుని వేషధారణ పట్టణవాసులను ఎంతగానో ఆకట్టుకుంది. గురు స్వామి అందే దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శివ స్వాములు ఊరేగింపు నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించడం జరిగిందని శివ స్వాములు తెలిపారు. శివ స్వాముల ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# నేడే మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

## - ఆర్డీవో ,తహసిల్దార్ ప్రేమ్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**

ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది.నేడు ఉదయం 8 గంటలకు నిర్దేశిత కేంద్రాల్లో లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేసినట్లు ఆర్డీవో పార్థసింహారెడ్డి, తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారుల తో పాటు, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు నియమించినట్లు తెలిపారు శాంతిభద్రతల పరిరక్షణకు కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు



చేయడంతో పాటు,కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలులో ఉంటుందని తెలిపారు.కౌంటింగ్ హాల్ లోపలికి కేవలం సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఎలక్షన్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. వీరందరూ తప్పనిసరిగా ఎన్నికల అధికారులు జారీచేసిన పాసులు కలిగి ఉండాలి. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను లోపలికి అనుమతించడం కుదరదని. పారదర్శకత కోసం అన్ని కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వెలుపల వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఇటీవల ముగిసిన ఈ ఎన్నికల్లో 79;01 శాతానికి పైగా పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే అభ్యర్థుల వారీగా వచ్చిన చెల్లుబాటయ్యే ఓట్లను 100 చొప్పున కట్టలుగా కడతారు. అలాగే నోటా, సందేహాస్పద ఓట్లను కూడా 100 చొప్పున బండిల్ చేస్తారు. వందకు తక్కువగా ఉన్న ఓట్లను విడిగా ఉంచి ఆ సంఖ్యను స్లిప్ పై రాస్తారు. సందేహాస్పద ఓట్లపై రిటర్నింగ్ అధికారి (ఆర్.ఓ) తుది నిర్ణయం తీసుకుంటారు.అని అన్నారు ఆయన వెంట తహసిల్దార్ ప్రేమ్ కుమార్,ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ పురం రాజులు, ఎంపీడీవో తాహెరా బేగం తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

## - బీర్కూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని శంకర్

**సూర్య,బీర్కూర్**

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజుపై కొంతమంది నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అటువంటి నాయకులకు పుట్టగతులు లేకుండా చేస్తామని బీర్కూరు మండలం కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గురువారం బీర్కూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల నెలకొన్న సంఘటనల దృశ్య ఎన్నికల ముందు కొంతమంది టిఆర్ఎస్ నాయకులతో బాన్స్ వాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూరు చంద్రశేఖర్ కుమ్మక్కై బాన్సువాడ మున్సిపాలిటీ ఎలక్షన్లలో డబ్బులు పంచుతూ సొంత కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయడానికి కంకణం కట్టుకొని, సొంత పార్టీ నాయకులను ఎన్నికలలో ఒడగొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని రుద్రూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇందూరు చంద్రశేఖర్



పై తీవ్ర హెచ్చరికలు చేశారు. గతంలో రాజకీయంగా ఎన్నో సహాయ సహకారాలు అందించిన వ్యక్తిపై ఆరోపణలు చేయడం సమంజసం కాదని అటువంటి నాయకుని పై లేనిపోని ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పోచారం శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో కొంతమంది నాయకులు రాజకీయంగా అభివృద్ధి చెంది ఇప్పుడు అటువంటి నాయకుని పై లేనిపోని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అటువంటి నాయకులకు రాబోయే రోజులలో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. కొంతమంది బీర్కూరు మండలం నాయకులు మొన్నటి వరకు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాజకీయ భిక్షతో ఎదిగి ఇప్పుడు ఏనుగు రవీందర్ రెడ్డి పంచాన చేరి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని గతంలో మన జీవితం ఏంటో తెలుసుకోవాలని వారు తెలియ జేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో నెలకొన్న సొంత పార్టీ నాయకుల పనితీరును త్వరలోనే రాష్ట్ర పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు తెలియజేస్తామని అటువంటి నాయకులను పార్టీలో నుండి వెళ్లగొట్టేలా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు రఘు, విజయ్ ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు శశికాంత్, బసవరాజ్, మాజీ ఎంపీటీసీ సందీప్ ఉప సర్పంచ్ పరమేష్,లాడేగామ గంగాధర్, రాజు, దొంతురం కాశిరాం తదితరులు ఉన్నారు.

# కౌమార దశలో వచ్చే మార్పులు పై అవగాహన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామంలో గురువారం వార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సమైక్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద సంస్థ సభ్యురాలు లావణ్య మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ గురించి వివరించారు. మహిళలపై జరుగుతున్న గృహ హింస చట్టంపై వివరించారు.ఈ చట్టం 2005లో పొందుపరచడం జరిగిందని అన్నారు.ప్రతి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8 9 10 తరగతి బాల బాలికలకు కౌమార దశలో వచ్చే మార్పులు ఆలాగే వాటి యొక్క తీవ్రతను గురించి వారికి వివరించారు. నిజామాబాద్ జిల్లాలో హెచ్ఐవి తో బాధపడే వాళ్ళు ఆర్థిక స్థలంబన కోసం విజేత పరస్పర సహాయ సహకార పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇందులో ప్రతి మండలంలోని హెచ్ఐవి తో బాధపడే వాళ్ళు సభ్యత్వం వాటదనంతో పాటు పొదుపు వేసుకోవడం జరుగుతుందని పలు గ్రామంలోని మహిళా సంఘ సభ్యులకు చెప్పడం జరిగిందని అన్నారు.ఈకార్యక్రమంలో అధ్యక్షురాలు,సిసి,సిఏ, తదితరుల పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పై కించపరిచే విధంగా పోస్టు చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మనోభావాలను దెబ్బతీసి కించపరిచే విధంగా వాట్సప్ గ్రూపుల్లో పోస్టులను పెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గోపాల్ పేట్ గ్రామ ఉపసర్పంచ్ గులాం హుస్సేన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సివి మనోహర్ రావు గారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళి, ఎండి. ఫరీద్, హనుమంత్ రెడ్డి, మంగలి యాదగిరి, మహేందర్, నారాయణ, లక్ష్మీకాంతం, కిషన్, సాయిలు తదితరులు ఉన్నారు.

# ఆదర్శ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహుకరించిన విద్యార్థులు

**సూర్య నాగిరెడ్డిపేట్**



తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో గురువారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తాము విద్యను అభ్యసి స్తున్న పాఠశాలకు తమ వంతుగా సహాయం చేయాలనే ఉద్దేశంతో రూ.20 వేల విలువ గల సౌండ్ సిస్టమ్‌ను ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలకు అందించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు. విద్యార్థుల పాఠశాల కృషికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం

**సూర్య బీబీపేట్**



సూర్య బీబీపేట్ మండలంలోని జనగామ గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీబీపేట మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ హేమశ్రీ మాట్లాడుతూ పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దూడలను ఆరోగ్యంగా కాపాడుకోవాలని నేటి దూడలే రేపటి పేయ్యలు అని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో 22 గేదెలకు చూడి పరీక్షలు, 2 గేదెలకు ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్, 8 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రామారెడ్డి మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామ్ చందర్ మండల పశు వైద్య సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొనడం జరిగింది.

# మధ్యాహ్న భోజన కార్మికులకు10 వేల వేతనం ఇవ్వాలి

**సూర్య,లింగంపేట్**



తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరి ంచాలని గురువారం లింగంపేట్ మండల విద్యాదికారి షౌకత్ అలీకి మండల మధ్యాన భోజనం కార్మికులు వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల లింగంపేట్ మండల నాయకుడు రాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతి నెల 10 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.గత సంవత్సరం ఆగస్టు నుండి,1 వ తరగతి నుంచి 8 వ తరగతి విద్యార్థులకు పెట్టిన కోడిగుడ్ల బిల్లు,9 వ తరగతి నుంచి 10 వ తరగతి విద్యార్థులకు పెట్టిన జనరల్ బిల్లు,రాగి జావ బిల్లు రాలేదన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన నిర్వాహకుల పెండింగ్ బిల్లులు అందజేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముస్తాపూర్ కిష్టయ్య,సూరాయిపల్లి లక్ష్మి,పెద్ది రాజు,భవానిపేట్ గంగారాం, యశోద, తహెర బేగం, మంజుల, లక్ష్మి, తదితరులున్నారు.

# అమెరికా వాణిజ్య ఒప్పందం నుంచి వైదొలగాలి

**సూర్య రెంజల్**




కేంద్ర ప్రభుత్వం అమెరికా వాణిజ్య ఒప్పందం నుంచి వైదొలగాలి అని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్టి నడిపి నాగన్న, గుమ్మల గంగాధర్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పార్వతి రాజేశ్వర్ అన్నారు. గురువారం రెంజల్ మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసిల్దార్ శ్రవణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా వాణిజ్య స్వేచ్ఛ ఒప్పందం చేసుకుందన్నారు. అమెరికా దేశం నుంచి మొక్కజొన్న పత్తి సోయాబీన్ మన దేశానికి ఎలాంటి సుంకాలు లేకుండా చేస్తారు.దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులతో పోల్చితే అమెరికా రైతుల ఉత్పత్తిలో ఖర్చులు చాలా తక్కువ ఈ ఒప్పందంతో మన దేశంలోకి విచ్చలవిడిగా దిగుమతి అవుతాయి మన రైతాంగం పండించిన పంటలకు అమ్ముకునే దారి లేక రైతులు దివాళిస్తారు 65 శాతం మంది జనాభా తొమ్మిది కోట్ల మంది పాడి రైతులు దివాలా తీస్తున్నారని వాపోయారు.భారత ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రెంజల్ మండలం నాయకులు పోశెట్టి, ఎర్రన్న, పోశెట్టి, పాల్గొన్నారు.

# వృద్ధురాలి మృతి

**సూర్య మోపాల్**

న్యాల్ కల్ గ్రామానికి చెందిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బల్గురు భోజవ్వ (75) గత నెల 20న ఇంట్లో చలి మంట వేసుకోగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకొని తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె మనవడు సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో పేర్కొన్నారు.

